విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 08, మే -2025 4 పేజీలు

అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అడిగేదెవరు?.. ఆపేదెవరు?

విశాలాంధ్ర - కొండాపురం : కొండాపురం - కలిగిరి ప్రధాన రహదారి వెంట కొండాపురంలోని 467 ఎ1 సర్వేనెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమించి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు ఆ వైపు చూడడమే లేదు. స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరంలోనే ఈ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణ పనులపై పలువురు స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు. ఇక్కడ శాశ్వత నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వీటిని అడ్డుకోకపోతే మరికొందరు కూడా ఇదే బాట పట్టే అవకాశం ఉంది. కావున అధికారులు ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రెండో పంట రబీకి 4 లక్షల ఎకరాలకు

సాగునీరు విడుదల : మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: గతంలో ఎన్నడూ లేని విధంగా సోమశిల జలాశయం నుంచి ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రెండో పంట రబీకి నాలుగు లక్షల ఎకరాలకు నీటిని విడుదల చేయడం జిల్లా రైతాంగం చరిత్రలో ఒక నూతన అధ్యాయమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. బుధవారం రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులతోకలిసిసోమశిలజలాశయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం గంగమ్మ తల్లికి చీర సారే జలహారతి సమర్పించి పెన్నా డెల్టాకు, ఉత్తర కాలువకు మంత్రి నీటిని విడుదల చేశారు. రెండో పంటకు నీటిని విడుదల చేయడం పట్ల రైతులందరూ రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో రెండో పంటకు సోమశిల జలాశయం కింద 3.60 లక్షల ఎకరాలకు 44 టిఎంసీలు, తెలుగు గంగ ప్రాజెక్టు కింద ఉమ్మడి నెల్లూరుజిల్లాలోని 1.60 లక్షల ఎకరాలకు 16 టిఎంసీలు నీటిని నేటి నుంచి రైతుల అవసరాల మేరకు విడుదల చేస్తామని చెప్పారు. తాను సుమారుగా 35 సంవత్సరాలుగా ఐ ఏ బి సమావేశాలకు హాజరవుతున్నానని, ఆ సమావేశాల్లో జిల్లాలో రెండో పంటకు 1.60 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు విడుదల చేసేవారని చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో రెండో పంటకు నీటిని విడుదల చేయడంలో సాగునీటి సలహా మండలి సమావేశాల్లో ప్రాంతాల మధ్య, రైతుల మధ్య, ప్రజా ప్రతినిధుల మధ్య తరచూ గొడవలు జరిగేవని, అందుకు భిన్నంగా ఈ ఏడాది అన్ని ప్రాంతాల రైతాంగానికి పుష్కలంగా సాగునీటిని అందిస్తున్నామని చెప్పారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మొదటి పంటకు నీటిని విడుదల చేసిన అనంతరం సమగ్ర సాగు నీటి యాజమాన్య వ్యవస్థ, నీటి నిల్వ సామర్థ్యం, సరఫరాలో క్రమశిక్షణ పాటించడం వలన జిల్లాలో సోమశిల, కండలేరు జలాశయాల్లో సుమారు 100 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలనిచ్చాయని, దీంతో రెండో పంటకు సాఫీగా నీటిని విడుదల చేయగలుగుతున్నామని మంత్రి ఆనం చెప్పారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతాంగం సమన్వయంతో ఇటీవల నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో రెండో పంటకు నీటి విడుదలపై చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సోమశిలలోనిల్వ ఉన్న 52 టీఎంసీలలో తాగు నీరు, ఇతర అవసరాలకు 12 టీఎంసీలను నిల్వ ఉంచి మిగిలిన 40 టీఎంసీలను రెండో పంటకు రైతాంగానికి అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తమ ప్రభుత్వంలో ఈ ఏడాది నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం గర్వకారణంగా ఉందని మంత్రి అన్నారు.సోమశిల జలాశయం ద్వారా పెన్నా డెల్టా రెండు లక్షల ఎకరాలకు 22.219 టీఎంసీలు, కనుపూరు ప్రధాన కాలువ కింద 20వేల ఎకరాలకు 2.223 టిఎంసీలు, కావలి కాలువ 74వేల ఎకరాలకు 8.2222 టీఎంసీలు, నార్త్ ఫీడర్ ఛానల్ 35వేల ఎకరాలకు 3.889 టీఎంసీలు, సౌత్ పీడర్ ఛానల్ 35వేల

2

రీసర్వే పూర్తయిన గ్రామాల్లో చర్యలు వేగవంతం -జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లాలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో గుర్తించిన అంశా లపై వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ రెవిన్యూ అధికారులకు సూచించారు. బుధవారం తిక్కన ప్రాంగణం లో కందుకూరు, కావలి రెవిన్యూ డివిజన్ పరిధిల్లోని తహసిల్దార్లతో రీ సర్వే, డిజిటలైజేషన్, నోషనల్ ఖాతాలు, నీటి తీరువా పన్ను వసూలు, సిటిజన్ సర్వీసెస్ తదితర రెవిన్యూ సంబంధిత విషయాలపై సమీక్షాసమావేశం నిర్వహించారు.గ్రామాల్లో రెండవ విడత ఎంపికైన గ్రామాల్లో రీసర్వే సక్రమంగా పూర్తి చేయాలని, ఇప్పటికే రీసర్వే పూర్తయిన గ్రామాల్లో తలెత్తిన సమస్యలను పరిగణలోకి తీసుకుని మరింత జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా రెవిన్యూ రికార్డులన్నింటినీ డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని, అందుకుగాను ముందుగా రెవిన్యూ కార్యాలయంలో అందుబాటులో ఉన్న రికార్డుల జాబితా తయారు చేయాలన్నారు. అలాగే నోషనల్ ఖాతాలను సాధారణ ఖాతాలుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి తీరువా పన్ను వసూళ్ల లో నిర్లక్ష్యం పనికిరాదని, రైతులు నీటి తీరువ పన్నును సక్రమంగా చెల్లిస్తేనే రైతులకు అందించే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంపికకు సులువుగా ఉంటుందన్నారు.ఆయకట్టు స్థిరీకరణ లెక్కింపుకుసైతం ప్రామాణికమవుతుందని రైతులకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే వివిధ రకాల పౌర సేవలు పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయని, పౌర సేవలకు సంబంధించిఆయా లబ్ధిదారులకు నేరుగా ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయంఎప్పటికప్పుడు సేకరిస్తున్నారన్నారు. పదే పదే ఒకే ప్రాంతం ప్రజల నుండి అసంతృప్తి వ్యక్తం అవుతుంటే, ఆయా పౌర సేవలు అందించే భాధ్యులపై చర్యలు ఉంటాయన్నారు. పిజిఆర్ ఎస్ అర్జీల పరిష్కారంలో ఫిర్యాదులకు ఆస్కారం లేకుండాతగు జాగ్రత్తలు వహించాలన్నారు.ఈ సమావేశంలో కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ,డిఆర్వో ఉదయభాస్కరరావు, కావలి ఆర్డిఓ వంశీకృష్ణ, సర్వే ఎడినాగశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాకిస్తాన్ ఉగ్రదాడికి ప్రతికారచర్య జయహో భారత సైన్యం : సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:పాకిస్తాన్ ఉగ్రదాడికి ప్రతి కారచర్య వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యంకు జయహో జయహో పాకిస్తాన్ డౌన్ డౌన్ నినాదాలతో ఓరెత్తిచ్చిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలుస్థానిక విఆర్సి అంబేద్కర్ విగ్రహం వద్దఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుజియా మాట్లాడుతూ పెహల్గాం ఘటన దురదృష్టకరం 26 మంది ప్రాణాలు తీసిన పాకిస్తాన్ ఉగ్రవాదులను హత మార్చాలి. ఈ యుద్ధంలో మనం గెలవాలి ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే దేశం లేకుండా చేయాలి. ఈ యుద్ధం ఎలా ఉండాలంటే మరి ఏ దేశమైనా మన భారతదేశం వైపు కన్నెత్తి చూడాలన్న భయపడి విధంగా పాకిస్తాన్‌కు చుక్కలు చూపించాలి ప్రధాని మంత్రి మోడీమంచి నిర్ణయం తీసుకున్నారు మేము స్వాగతిస్తున్నాం అదేవిధంగా రాజకీయ అజ్ఞాని పవన్ కళ్యాణ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిది ఒక డిప్యూటీ సీఎం హోదాలో ఉండి ముస్లింలందరూ ఉగ్రవాదులు అనడం మంచిది కాదు ముస్లిం సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి లేని పక్షంలో ముస్లింలు పవన్ కళ్యాణ్ కి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి మధు, ఎస్ డి పి ఐ జిల్లా అధ్యక్షులు అజీజ్, కాంగ్రెస్ పార్టీ నగరం అధ్యక్షులు ఇర్ఫాన్, ముస్లిం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు షాహుల్, ముస్లిం రైట్ ఫారం ఉమర్, వెల్ఫేర్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిలాని, మౌలానా అబ్దుల్ అజీజ్, గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల రవి, షాజహాన్, మున్వర్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ "కగార్ "ను వెంటనే ఆపు చేయాలి

వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :ఆపరేషన్ కగర్ వెంటనే ఆపివేయాలని వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరులోని సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్,పౌరహక్కుల సంఘం నాయకులు అబ్బాయి రెడ్డి ఎల్లంకి వెంకటేశ్వర్లు సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు సాగర్ తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చత్తీస్గడ్ ప్రాంతంలో ఆదివాసులను అన్యాయంగా కేంద్ర ప్రభుత్వం ఫోటోలు పెట్టుకుంటుందని ఆ ప్రాంతంలో ఎన్నో ఏళ్ల నుంచి నివసిస్తున్న ఆదివాసులకు అటవీ ప్రాంతాన్ని పరిరక్షించుకుంటుంటే ఈరోజు కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి అత్యంత విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు ద్వారా దత్తం చేసేందుకు ఈరోజు మావోయిస్టుల పేరుతో అన్యాయంగా దాదాపుగా ఒక 600 మందికి పైగా పొట్టన పెట్టుకుందని దీనిలో అధికంగా యువకులే ఉన్నారుఅని వారన్నారు. మావోయిస్టు పార్టీలు స్వచ్ఛందంగా దీనిపైన శాంతియుతంగా చర్చించేందుకు సిద్ధమని వారు ప్రకటించిన కేంద్రం వారి ప్రకటనను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అన్యాయంగా ప్యారా మిలిటరీ,పోలీసులను రంగంలో దింపి వేలాదిబందిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు దీనిపైన కేంద్ర ప్రభుత్వం తక్షణం తన ఆపరేషన్ కగార్ లో ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున మామాక్ష పార్టీ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు రామరాజు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నందిపోగురమణయ్య, కందుకూరు నియోజకవర్గ సిపిఐ నాయకులు హుస్సేన్ సిపిఎం పార్టీ నాయకులు పుల్లయ్య సిఐటియు జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్, రిపబ్లిక్ పార్టీ నాయకులు నరసింహులు లీలా మోహన్ ఆదివాసి హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ బాబు, లతోపాటు పలువురు వామపక్ష నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని మావోయిస్టు పార్టీలతో వేషరత్తుగా చర్చలు జరిపి శాంతియుతంగా సమస్య పరిష్కరించుకోవాలి లేని పక్షంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సాగునీరు విడుదల : మంత్రి ఆనం

(మొదటి పేజీ తరువాయి)

ఎకరాలకు 3.889 టీఎంసీలు మొత్తం 3.64 లక్షల ఎకరాలకు 40.442 టీఎంసీలు సోమశిల జలాశయం ద్వారా,తెలుగు గంగ ప్రాజెక్టు కింద నెల్లూరు జిల్లాలోని 35,360 ఎకరాలకు, తిరుపతి జిల్లాలోని 1,24,640 ఎకరాలకు 16 టీఎంసీలు నీటిని విడుదల చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని పంపిణీ చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. కండలేరు జలాశయం నుంచి తమిళనాడుకు ఐదు టీఎంసీల వరకు నీటిని అందించామని, ఇంకా వారికి అవసరమైన నీటిని సత్య సాయి గంగా కెనాల్ ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి చెప్పారు.సోమశిలజలాశయాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సూచనల మేరకు జిల్లాలో రెండో పంటకు నీటిని విడుదల చేస్తున్నామని మంత్రి ఆనం పేర్కొన్నారు. సీఎం ఆదేశాల మేరకు సోమశిల హై లెవెల్ కెనాల్ పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు మొదలుపెట్టామని,. ఈ పనులు పూర్తయితే మర్రిపాడు, అనంతసాగరం మండలాల రైతాంగానికి సాగునీటి, తాగునీటి సమస్య తీరుతుందన్నారు. ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉదయగిరి నియోజకవర్గం రైతాంగానికి నీరు పుష్కలంగా లభిస్తుందన్నారు. చాలా సంవత్సరాల తర్వాత రెండో పంటకు జిల్లా రైతాంగానికి సరిపడ నీటిని విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రైతాంగ ప్రయోజనాలే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగామంత్రి ఆనంరామనారాయణరెడ్డి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సోమశిల, పెన్నా డెల్టా ప్రాజెక్టు కమిటీల చైర్మన్లు కేశవ్ చౌదరి, రాజగోపాల్, ఆర్డిఓ పావని, సోమశిల, తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్ ఈలు వెంకటరమణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, ఈఈ మల్లికార్జున, పలువురు ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

వీపిఆర్ సహకారంతోనే మాకు మైనింగ్ అనుమతులుశ్రీ కళ్యాణరామ కంపెనీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:వెంకటగిరి రాజా లకు చెందిన మైనింగ్ ప్రధాన గణిత సంబంధించి అనుమతులు ఇవ్వడంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తమ వంతు సహకారం అందించారనివెంకటగిరి రాజాలకు చెందిన శ్రీ కళ్యాణరామ కంపెనీ ప్రకటించింది. ఈ మేరకు ప్రకటనను మీడియాకు విడుదల చేశారు. వెంకటగిరి కేంద్రంగా తమ మైనింగ్ కంపెనీ పనిచేస్తుందన్నారు. సైదాపురం మండలం, కలిచేడు %ద% గోకులబ్రిందవనం గ్రామాలలో మైకా, క్వార్ట్జ్, ఫెల్డ్‌స్పార్క్వారీలనుకలిగిఉన్నామన్నారు.తాము 1920లు/ 1930 ల నుండి ఏపీ మచ్చలేని రికార్డుతో మా మైకా, క్వార్ట్జ్, ఫెల్డ్‌స్పార్ క్వారీలను నిర్వహిస్తు న్నామని మా ఐదవ తరం కుటుంబ సభ్యులు క్వారీయింగ్ కార్యకలాపాలలో పాల్గొంటు న్నారన్నారు. దయచేసి కొందరు సొంత ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి తమను లాగ వద్దన్నారు. వాస్తవాలను ప్రతి ఒక్కరు గమనించాలన్నారు.కొందరు స్వార్థ ప్రయోజనాలు మరియు తప్పుదారి పట్టించే ప్రాధాన్యతల కారణంగా మా క్వారీలు ప్రస్తుతం పనిచేయడం లేదని. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బలవంతం చేశారని కొందరు చెప్పడం అవాస్తవాలు అన్నారు. తమ క్వారీలకు అనుమతులకు విపిఆర్ చేసిన సహకారాన్ని ఆ ప్రకటనలో గుర్తు చేసుకున్నారు.

న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలోన్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-కావలి : న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.బుధవారం హైకోర్టు వారి ఆదేశాలమేరకు కావలి సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఏ.గీతవాణి సూచనలు మేరకు కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో వెంగళరావు నగర్ వరదా రెడ్డి పార్కు దగ్గర వున్న 25వ వార్డు సచివాలయం దగ్గర మేడే వారోత్సవాలలో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ మరియు న్యాయ వాది ఇసకల సాయి ప్రసాద్ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులు ఫైనాన్స్ సంస్థల దగ్గర డబ్బులు తీసుకొనేటప్పుడు ఖాళీ ప్రామిసరి నోటు, ఖాళీ చెక్కులు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని అలాగే చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలి అని సాయి ప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్ యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఉచితంగా న్యాయ సహాయం లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చునని, తమపిల్లలను బాగా చదివించి ప్రయోజకులని చేయాలని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పెంచలకోన క్షేత్రంలో బ్రహ్మోత్సవాలకు శ్రీవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రంలో ఈనెల 8 తేది నుండి 14 వరకు జరుగు వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమగు సందర్భంగా శ్రీ వార్ల కు పట్టు వస్త్రములు సమర్ప,8 వ తేది గురువారం ఉ.7.35 నీఎం లకు శ్రీ వార్ల ఉత్సవ మూర్తులు గోనుపల్లి నుండి పెంచలకోన క్షేత్ర మునకు శోభాయాత్రగా వేంచేయు ట సందర్భముగా భక్తులు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగల రని ఆలయ ఉపకమీషనర్, కార్య నిర్వహక అధికారి పో రెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలిపారు.

జూన్ 22న మిస్టర్ సింహపురి స్టీల్ మెన్ బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్ - 2025

పోస్టర్స్‌ను ఆవిష్కరించిన కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి : జూన్ 22న మిస్టర్ సింహపురి స్టీల్ మెన్ బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్ - 2025 పోస్టర్స్‌ను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ జూన్ 22వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి కావలి పట్టణంలోని బృందావనం కాలనీ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వ్యాయామంలోనే నవజీవన ప్రమాణాలు చిగురిస్తాయని, క్రమశిక్షణ మన జీవనాన్ని మారుస్తుందని, వ్యాయామం మన జీవితాన్ని మారుస్తుందన్నారు. మనిషి జీవితంలో ఆరోగ్యం ఎంత ముఖ్యమో అలాంటి ఆరోగ్యం మన సొంతం కావాలంటే మనం నియమ నిష్టలతో - ప్రణాళికా బద్ధంగా ఆహారం వ్యాయామం కొనసాగించడం ద్వారా అందమైన శరీర సౌష్టవము -ఆరోగ్యకరమైన జీవనంతో ముందుకు కొనసాగి జీవన ప్రమాణాలు పెరిగి ఉల్లాసంగా జీవితాన్ని సాగించగలమన్నది యదార్ధ సత్యమన్నారు. ఎవ్వరైనా డబ్బు సంపాదించటం తేలికే కానీ ఆరోగ్యాన్ని పొందటం అంత తేలికైన పనికాదన్నారు. కఠోరదీక్ష-సమయపాలనతో కూడిన వ్యాయామంతో అది సుసాధ్యమన్నారు. వ్యాయమంతో వచ్చే ఆరోగ్యం వల్ల చక్కటి శరీర సౌష్టవం కలిగి మనసు ఉల్లాసంగా ఉత్తేజంగా ఉండి ఎటువంటి అనారోగ్యాలను దరిచేరనివ్వదన్నారు. ప్రతి మనిషికి నేను ఫిట్ గా ఉన్నాను అనే భరోసా, భావన కల్గిస్తున్నది వ్యాయామం ఒక్కటే అని తెలిపారు. వ్యాయామం - ఆరోగ్యం నినాదంతో జూన్ 22న మన కావలి పట్టణంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వ్యాయామ ప్రదర్శన కనువిందు చేయబోతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కె. మాధవరెడ్డి, ఆర్గనైజర్స్ సెక్రటరి బి. జగన్, తదితరులు పాల్గొన్నారు.

ఆదిమూర్తి పురం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

విశాలాంధ్ర-కొండాపురం :ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచన మేరకు కొండాపురం మండలం ఆదిమూర్తిపురం గ్రామం టీడీపీ నాయకులు జాగర్లమూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ ఆంధ్ర, స్వచ్ దివస్ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటికి తడి చెత్త, పొడి చెత్త కి డబ్బాలు పంపిని చేయటం జరిగింది.. ఈ సందర్భంగా జాగర్లమూడి శ్రీనివాసరావు మాట్లాడుతు గ్రామంలోని ప్రజలందరూ కూడా తమ ఇంటిని ఎలా శుభ్రంగా వుంచుకొంటున్నారో అలాగే గ్రామాన్ని కూడా శుభ్రంగా వుంచుకోవటం మన అందరి బాధ్యతగా కంకణం కట్టుకోవాలని అలా అందరూ చేసినప్పుడే గ్రామం పరిశుభ్రం గా వుంటుంది అని, అలాగే అంటు రోగాలు కూడా రాకుండా వుంటాయని మాట్లాడటం జరిగింది. అలాగే గత ప్రభుత్వం చెత్త మీద కూడా పన్నులు విధించి ప్రజల రక్తాన్ని పీల్చుకుతిన్నారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల మీద భారం పడకూడదని చెత్త పన్నును రద్దు చేయటం జరిగింది అని మాట్లాడటం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ మంచాల ఏడుకొండలు, కొల్లా రామకృష్ణ, ఐతా వెంకటేశ్వర్లు, పాటిబండ్ల వేణు, %ు%. నరఫనాయుడు, గ్రామ పరిశుద్ధ కార్మికుడు బెజవాడ గురవయ్య పాల్గొనటం జరిగింది..

పెంచలకోన బ్రహ్మోత్సవాల ఫెస్టివల్ కమిటి పరిచయం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థానంలో ఈ నెల 8 వ తేది నుండి 14 వ తేది వరకు జరుగు బ్రహ్మోత్సవాలకు ఏర్పాటైన ఫెస్టివల్ కమిటి చెర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి,సభ్యులతో బుధవారం దేవాలయంలో ఉపకమీషనర్, కార్యనిర్వాహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఫెస్టివల్ కమిటితో జరుగ నున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమాలపై సమీక్ష పరిచయ కార్యక్రమం జరిగింది.

త్యాగశీలి అల్లూరి నూట ఒకటవ వర్ధంతికి ఘననివాళి

విశాలాంధ్ర-కావలి :స్వాతంత్ర పోరాటం లో బ్రిటిషు వారికి ఎదురొడ్డి పోరాడిన త్యాగశీలి అల్లూరి సీతారామరాజు యువతకి స్ఫూర్తి ప్రదాత అని లోక్ అదాలత్ సభ్యుడు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు . పట్టణం లోని వెంగళరావు నగర్ ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాల ఆవరణలో అల్లూరి సీతారామరాజు నూట ఒకటవ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న మాలకొండారెడ్డి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశం కోసం అసువులు బాసి నేటికీ నూరు ఏళ్ళు నిండినాయి అని తెలిపినారు. గిరిజనుల హక్కుల కోసం బ్రిటిష్ పాలకుల దోపిడీకి వ్యతిరేఖంగా మన్యం ప్రాంతంలో పోరాడిన యోధుడని వారి దేశ భక్తిని కొనియాడినారు.నేటి యువత దేశభక్తి ని తెలుసుకొని దేశ ప్రగతి కి తోడ్పడాలని కోరినారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ శ్యాంసుధాకర్ ఆధ్వర్యం లో అల్లురి చిత్రపటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు నిరంజని, మనోహర్ తదితరులు పాల్గొని ఘనమైన నివాళులు అర్పించారు. విద్యార్థులు , యువత సామాజిక స్పృహ తో బాధ్యతాయుతమైన పౌరులు గా ఎదిగి సమాజ హితవుకు పాల్పడాలని కోరారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మన్యం వీరుడు, స్వాతంత్ర సమరం లో అసువులు బాసిన మన్యం దొర అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగమణి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్వాతంత్రం కోసం కొందరు నాయకులు ఎన్నుకోగా, అప్పట్లో బ్రిటిష్ వారి ఆగడాలు గిరిజనులపై ఎక్కువగా ఉండటంతో గిరిజన నాయకులలో చైతన్యం తీసుకుని వచ్చేందుకు అల్లూరి సీతారామరాజు ప్రత్యేక గిరిజనులకు పోరాట పటిమల నేర్పించడం ఆ విధంగా బ్రిటిష్ వారిపై ఆయన గిరిజనులతో కలిసి పలుమార్లు పోరాటం చేయడం చివరకు బ్రిటిష్ వారి తోటలకు బలహీన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది, సమరత సేవా ఫౌండేషన్ కార్యకర్త పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయండి : ఎంపిడిఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేయాలని ఎంపిడిఓ నరేంద్ర దేవ్ అన్నారు.బుధవారం మండలంలోని పోలినేనిపాలెం సచివాలయంను ఎంపిడిఓ నరేంద్ర దేవ్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు పట్టికను పలు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సచివాలయంలో అందాల్సిన సేవలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని అన్నారు.సచివాలయం సిబ్బంది ప్రజలపట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నయ్య కుటుంబానికి రూ.4 లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని రావి గుంటపల్లి గ్రామంలో ఈనెల 4 వతేది పిడుగు పాటుతో మృతి చెందిన తాటి బొయిన చిన్నయ్య కుటుంబానికి వేంకటగిరి నియోజక వర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామ కృష్ణ రూ.4 లక్షల చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రముఖులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థానం ఫెస్టివల్ కమిటి చెర్మన్ చెన్ను తిరుపాలురెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు దందోలు వెంకటేశ్వరరెడ్డి , రాపూరు మండల తహ సిల్దార్ నరసింహం, డిప్యూటీ తహసిల్దార్ అశోక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవితేజ, బొజ్జనపల్లి వీఆర్వో, రావిగుంటపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవుల పెంచల నరసయ్య పాల్గొన్నారు.

భువన్ రిబు ఆశయాలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : వరల్డ్ జూరిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది భువన్ రిబును సత్కరించారని, ఆయన ఆశయాలు తమకు స్ఫూర్తిదాయకమని, చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఐ.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన గతంలో జేఆర్ సి నెట్ వర్క్, తమ సొసైటీలతో కలిసి పనిచేశారని గుర్తు చేశారు. జిల్లాలో పలుచోట్ల నిర్వహించిన బాలల హక్కుల సాధనకై కార్యక్రమాలకు, ఆయన నాయకత్వం వహించారని తెలిపారు. ఎన్జీవో భాగస్వాములతో కలిసి బాల్య వివాహాలను అరికట్టడం, పిల్లలకు రక్షణ కల్పించడం, వంటి వ్యూహాత్మక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. అలాగే జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ వ్యవస్థాపకులుగా ఆయన వ్యవహరించారన్నారు. బాలల హక్కుల కోసం ఎన్నో అవగాహన కార్యక్రమాలను జిల్లాలో విస్తృతంగా నిర్వహించారని తెలిపారు. అలాగే బాల్యవివాహాలను అరికట్టే చర్యలను ఎన్నో చేపట్టారని తెలిపారు.

సోమిశెట్టి మధుసూదన్ రావు కుటంబాన్ని పరామర్శించిన స్వచ్ఛందసేవా సంస్థలు

విశాలాంధ్ర-కావలి:వివిధ స్వచ్ఛేంద సంస్థల గౌరవ అధ్యక్షులు,షేక్.ఖాదర్ బాష ఆధ్వర్యంలో కావలిలోని వారి స్వగృహము నకు వెళ్లి, మధుసూదన రావు చిత్రపటమునకు పుష్ప మాలను సమర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,బాధతప్త మనసుతో నివాళులర్పించారు. ఇటీవల కావలి వాస్తవ్యులు యువ సాఫ్ట్ వెర్ ఇంజనీర్ సోమిశెట్టి మాధసుధనరావు కుటుంబం ఎంతో సంతోషంగ కాశ్మీర్ కు విహార యాత్రలకు వెళ్లిన నేపథ్యంలో ఉగ్రవాదులు,పహల్గామ్ దాడుల్లో, అమానుషంగా, విచక్షణ రహితంగ కాల్పులు జరిపారు. పై కాల్పులలో వివాదరహితలు, సౌమ్యులు,మధుసూదన్ రావుగారు ధైనందిక స్థితిలో ప్రాణాలు కోల్పోయారు, చాలా బాధాకరం, విచారకరం,మధుసూదన్ లేనిలోటు ఎవరు తీర్చలేనిది. ఆ కుటుంబంము నకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు,అన్ని విధముల ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.సోమిశెట్టి మాధసూదనరావు భార్య కామాక్షిని, తల్లి దండ్రులు సోమేశెట్టి తిరిపాలు, పద్మావతి, పిల్లలను,పరామర్శించి మనోనిబ్బరంగ ఉండాలని, ప్రఘాడ సానుభూతి తెలియ చేయడమైనది..జనసేనసీనియర్ నాయుకులు వెంకటసుబ్బయ్య,స్వచ్ఛేంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాష,డాక్టర్ రమణయ్య, వాయిస్ అఫ్ ముస్లీమ్ మైనారిటీ మొఘల్ సలీం బేగ్, మీకోసం దిలీప్ కుమార్, రత్నమ్మ ఫౌండేషన్ ప్రసాద్ రావు, ఆపద్బాంధవ సేవా ట్రస్టదామ మధుసూదన్ రావు,హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘనిబాష, మహబూబ్ బాష, టైం టు హెల్ప్ రమేష్, ఓట్టురు మస్తానయ్య , సామాజిక కార్యకర్తలు,. మాల కొండారెడ్డి, శారద,విశ్రాంత ఉద్యోగి, ప్రభాకర్, విజయ్ దే వరకొండ పాల్గొన్నారు.

వీర బ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవంలో కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి :కావలి పట్టణం వెంగళరావు నగర్ లోని నవ వికాస్ వద్ద మరియు వెంగళరావు నగర్‌లోని శివాల యం సమీపంలోని వీర బ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానాల్లో జరిగిన వీర బ్రహ్మేంద్ర స్వామివారి ఆరాధన మహెూత్సవాల్లో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు ఉండాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మొగిలి కల్లయ్య, పోతుగంటి అలేఖ్య, పోట్లూరి శ్రీనివాసులు, శానం హరి, నాయుడు రాం ప్రసాద్, తిరివీధి ప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

అల్లూరి సీతారామరాజుకు ఎంపిడిఓ భవాని ఘన నివాళి

విశాలాంధ్ర-రాపూరు:గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా బ్రిటిష్ పాలకులను ఎదిరించి పోరాడిన అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మండల అభివృద్ధి అధికారిణి భవాని పూల మాలవేసి నివాళులర్పంచారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ భవాని మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సుమారు యోధుడు, సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి తన ప్రాణాలను సైతం అర్పించిన యోధుడు అల్లూ రి సీతారామరాజు అని,విప్లవ జ్యోతి, మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడన్నారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాడిన వ్యక్తి అల్లూరి సీతా రామరాజు అని తెలిపారు.టిడిపి మండల అధ్యక్షులు దందొలు మాట్లాడుతూ విశాఖ జిల్లా పాండ్రంగి లో 1897 జులై 4 న అల్లూరి సీతా రామరాజు జన్మించారని వారి స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు ప్రాంతం. సాయుధ పోరా టం ద్వారానే స్వాతంత్రం సాధ్యమ ని నమ్మి తన ప్రాణాలను సైతం అర్పించిన మహాయోధులు అల్లూరు సీతారామరాజు అన్నారు. గిరిజన ప్రాంత ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షనురగిలించడంలో అల్లూరి సీతారామరాజు ప్రముఖ పాత్ర పోషించారు. స్వాతంత్ర ఉద్యమం లో అల్లూరి పోరాటపటిమ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. భరతమాతను దాస్య శృంఖలాల నుంచి విముక్తి చేసేందుకు ఉద్యమబాట పట్టి, బ్రిటిష్ సైన్యాన్ని గడగడ లాడించారని గుర్తుచేశారు. భారతదే శంలో గిరిజనుల అణచివేతను వ్యతిరేకించిన అల్లూరి, విప్లవ జ్వాలను తగిలించి, బ్రిటిష్ వారు చేస్తున్న దోపిడీపై గిరిజన ప్రజలలో చైతన్యం కలిగించడంలో ప్రత్యేక కృషి చేశారని మహా పోరాటయోధు డని కొనియాడారు. కావున అల్లూరి సీతారామరాజు ఆదర్శాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తి గా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిపాలనాధికారి దశరధరామిరెడ్డి,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కలువాయిలోని సచివాలయం ఎదురుగా రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర-కలువాయి: కలువాయిలోని సచివాలయం ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించే ప్రయత్నంలో అదుపు తప్పి పడిపోయిన ద్విచక్ర వాహనం వాహనంపై వున్న ఒక వ్యక్తికి స్వల్ప గాయాలు కావడం తో కలువాయి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించిన స్థానికులు క్షతగాత్రుడు కేరళకి చెందిన బెస్టిన్‌గా గుర్తింపు.వీరు కొంత కాలంగా కలువాయిలో వుంటూ చర్చి నిర్వహిస్తున్నట్లు సమాచారం.

కిశోర వికాసంపై అవగాహన

విశాలాంధ్ర-కలువాయి : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన కిషోర్ వికాసం కార్యక్రమం పై కలువాయి మండలంలోని పెరమకొండ గ్రామంలో ని అంగన్వాడి కేంద్రంలో రాపూర్ సిపిడిఓ సునంద ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్య భద్రత, పౌష్టికాహార, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు వలన జరిగే అనర్థాలు,తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో, సీడీపీఓ సునంద, అంగన్వాడి కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో అల్లూరి వర్థంతి వేడుకలు

విశాలాంధ్ర: -మనుబోలు : మనుబోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం మన్యందొర అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు నిర్వహించారు, ముందుగా ఎంపీడీవో జలజాక్షి ఆయన చిత్రపటానికి పూలమాలు చేసి నివాళులర్పించారు. అనంతరం, మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర సమయంలో మన్యం దొర అల్లూరి సీతారామరాజు చేసిన కృషిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నిరంజన్, జూనియర్ అసిస్టెంట్ రమేష్, బోర్ మెకానిక్ మల్లికార్జున్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఖేలో ఇండియాకి ఎంపికైన ప్రకాష్

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఈ నెల6 న కర్నూలు లో జరిగిన ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి బీచ్ సెపక తక్రా పోటీలలో పాల్గొని జాతీయ స్థాయి బీచ్ సెపక్ తక్రా ఎంపిక కావడం జరిగిందని బాపన పాటి ప్రకాష్ బుధవారం తెలిపారు.ఈనెల 19 నుంచి 24 వరకు గుజరాత్ లో జరగబోయే ఖేలో ఇండియా బీచ్ సెపక్ తక్రా రాష్ట్ర జట్టు లో పాల్గొనేందుకు అవకాశం దక్కిందని ఆయన తెలిపారు. ప్రకాష్ ప్రస్తుతం విబిఆర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో పి.ఈ.టి పనిచేస్తున్నారు ఈ సందర్భంగా విబిఆర్ యాజమాన్యం ఆయనను అభినందించారు.

ఆధార్ నమోదు పరిశీలన

విశాలాంధ్ర-విడవలూరు : గిరిజనుల కోసం మండల పరిధిలోని గాదెలదిన్నె ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీవో నగేష్ కుమారి బుధవారం పరిశీలించారు ఎంపీడీవో మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టిందన్నారు ఈనెల 15వ తేదీ వరకు వివిధ గ్రామాల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిడిఓ భవాని

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ,కార్యదర్శి కవిత పంచాయతీ తరపున స్థానిక కోరా బిల్డింగ్ సెంటర్‌లో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు మంచి నీటి చలివేంద్రాన్ని ఎంపీడీఓ భవాని బుధవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల పరిపాలనా అధికారి దశరధరామిరెడ్డి, పంచా యతీ విస్తరణాధికారి బాలకృష్ణ,7 వ వార్డు సభ్యురాలు, రాష్ట్ర ఎస్సి, ఎస్టీ,బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ ఆరీఫా,నాయకులు భూపతి జయ రామయ్య,మండల కార్యాలయం సిబ్బంది,సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంధి,ప్రజలు పాల్గొ న్నారు.

స్పందన లేని విద్యుత్ శాఖ అధికారులు

విశాలాంధ్ర-వరికుంటపాడు : మంగళవారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవడంతో మండలంలోని తోటల చెరువుపల్లి బీసీ కాలనీ సమీపంలో విద్యుత్ స్తంభం నేలకొరిగింది.స్థానికులు సమస్యను పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలిపిన పట్టించుకోని అధికారులు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఇప్పటికైనా విద్యుత్ స్తంభాన్ని సరిచేసి విద్యుత్ కు అంతరాయం కలగకుండా చూడాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం మన్యం దొర అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమంనిర్వహించారు. ముం దుగా ఆయన చిత్రపటానికి పూలమాలు చేసి నివాళులర్పించారు అనంతరం, మండల విద్యాశాఖ అధికారి 2జి శేషగిరిరావు, మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర సమయంలో మన్యం దొర అల్లూరి సీతారామరాజు చేసినటువంటి కృషిని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో జీవీ రమేష్ బాబు, మండల ప్రజాపరిషత్ కార్యాలయం సీనియర్ సహాయకులు మలిశెట్టి, రమేష్ బాబు, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ పార్లపల్లి సునీల్ గ్రామ సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంఎల్‌హెచ్‌పిల అనుచిత వ్యాఖ్యల పట్ల నిరసన

విశాలాంధ్ర-వరికుంటపాడు : ప్రభుత్వ వైద్య సిబ్బంది ఏఎన్ఎం , సూపర్వైజర్ ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎం ఎల్ హెచ్‌పిలను, వారి విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నట్లు వరికుంటపాడు ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది అన్నారు. అటువంటివారిని కఠినంగా శిక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు.

భారత పరాక్రమాలకు ఆపరేషన్ సింధూర్ నిదర్శనం -ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఆపరేషన్ సింధూర్ లో భాగంగా భారీ సంఖ్యలో ఉగ్రవాదులను మట్టుబెట్టిన భారత్ ఆర్మీ పై నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. భారత సైన్యం పరాక్రమాలు ఏంటో పాకిస్తాన్ కు చూపించారన్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ఇది భారత్ తక్షణ, ధీటైన ప్రతీకారంగా అభివర్ణించారు. ఈ విజయవంతమైన ఆపరేషన్ దేశం మొత్తానికి గర్వ కారణమని,భారత్ జోలికి వస్తే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో పాకిస్తాన్‌కు ఈ దాడి స్పష్టంగా తెలియజేసిందన్నారు. ఈ శక్తివంతమైన నిర్ణయానికి నాయకత్వం వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. దేశ భద్రత కోసం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, శత్రువుకు భయంకర ప్రతిస్పందన ఇస్తున్న భారత సాయుధ దళాలకు ధన్యవాదాలు తెలిపారు. ఉగ్రవాదంపై భారత్ పోరు కొనసాగుతుందని ఆయన ఉద్ఘాటించారు.

మహిళా క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

-ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఉత్సాహంగా క్రీడా పోటీలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : జిల్లాస్థాయి అస్మిత సిటీ లీక్ మహిళా ఫుట్ బాల్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు, బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఉత్సాహంగా నిర్వహించిన ఈ పోటీలలో మహిళా క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి విజయం సాధించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ విజయవాడ వారి ఆదేశాలతో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించగా, క్రీడాకారులు పోటాపోటీగా పాల్గొన్నారు. తొలుత సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఆర్.కె.యతిరాజు ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా యతిరాజు మాట్లాడుతూ మహిళలలో దాగివున్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి ఏడు మహిళా క్రీడాకారుల జట్లు విచ్చేసి పాల్గొన్నారని తెలిపారు. సుమారు 70 మంది మహిళా క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల జట్లకు రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు, ట్రోఫీలు, సర్టిఫికెట్లను ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం సీనియర్ నేషనల్ ఫుట్బాల్ టోర్నమెంట్లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించిన ఏ వనజా క్రీడాకారునికి శాలువా కప్పి సత్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కోశాధికారి పి.ఉమాశంకర్, సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విధులను నిబద్ధతతో నిర్వహించండి - కమిషనర్ వై.ఓ నందన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు నగర పాలక సంస్థలో వివిధ విభాగాలలో విధులను నిర్వహిస్తున్నసిబ్బంది నిబద్ధతతో తమ బాధ్యతలను నిర్వహించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని వివిధ విభాగాలను కమిషనర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పెన్షన్ విభాగాన్ని సందర్శించిన కమిషనర్ విభాగం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలనుఅడిగి తెలుసుకున్నారు. అనంతరం వివిధ కేటగిరీలో పెన్షన్ లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. హౌసింగ్ విభాగంలో సిబ్బంది దైనందిన విధుల నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. టిడ్కోలబ్ధిదారులకు హౌసింగ్ విభాగం సిబ్బంది అందిస్తున్న సేవలను పరిశీలించారు. అనంతరం వార్డు సచివాలయాలకు సంబంధించిన హెచ్ సెక్షన్ ను తనిఖీ చేశారు. సచివాలయాల కార్యదర్శుల ప్రతిరోజూ అటెండెన్స్, మంజూరు చేసిఉన్న సెలవులు వివరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సెక్రటరీ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో ఆస్తమాను అదుపులో ఉంచుకోవచ్చు : మెడికవర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఆస్తమా, ఆయాసం, ఉబ్బసం పేరు ఏదైనా సమస్య మాత్రం ఒక్కటే.అది ఊపిరికోసం ఉక్కిరిబిక్కిరి అయిపోవడం.ఆస్తమాతో బాధపడుతున్నప్పుడు ఎక్కడా ఒక చోట కుదురుగా కూర్చోలేం. స్థిమితంగా నిల్చోలేం. హాయిగా స్వేచ్ఛగా గాలి పీల్చుకోలేం. మొత్తంగా ఆస్తమా జబ్బు మన పాలిట ఓ పెద్ద నరకం. ఆస్తమా ఉధృతమైతే క్షణమొక యుగంగా గడపాలి. ఊపిరి కోసం ఒడ్డున పడ్డ చేపలా విలవిలలాడాల్సి వస్తుంది. అయితే ఆస్తమాను సత్వరమే గుర్తించి సకాలంలో చికిత్స మొదలు పెడితే దాన్ని అదుపులో ఉంచుకోవడంతో పాటూ నిండు జీవితాన్ని హాయిగా గడపవచ్చు అంటున్నారు నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ అండ్ స్లీప్ స్పెషలిస్ట్ డాక్టర్ జి.ఎల్ సుష్మితా రెడ్డి, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ కాటంరెడ్డి కౌషిక్ రెడ్డి. ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ లో జరిగిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ సుష్మితా రెడ్డి, డాక్టర్ కౌషిక్ రెడ్డి మాట్లాడు తూమనిషి ముక్కు ద్వారా పీల్చే గాలి ఊపిరితిత్తులకు చేరుతుందన్నారు. ఆ క్రమంలో అవసరమైన ఆక్సిజన్ లభించిన తర్వాత మిగతా గాలిని శ్వాస కోశాలు బయటకి పంపిస్తాయని తెలిపారు. గాలి బయటకు స్వేచ్ఛగా వెళ్లేందుకు శ్వాసకోశ నాళాలు బాగా వెడల్పుగా ఉంటాయని, ఆస్తమా వ్యాధి బారిన పడిన వారికి శ్వాసకోశ నాళాలు వాపునకు గురై సన్నగా కుదించుకుపోతాయని వెల్లడించారు. దీంతో శ్వాస తీసుకోవడం అతి కష్టంగా మారిపోతుందన్నారు.చల్లటి వాతావరణం, చల్లటి పదార్థాలు ఆస్తమా బాధితులకు శత్రువుగా చెప్పుకోవచ్చునని, దానికి తోడు జలుబు తోడైనప్పుడు ఆస్తమా మరింత తీవ్రం అవుతుందని డాక్టర్ జి.ఎల్ సుష్మితా రెడ్డి, డాక్టర్ కౌషిక్ రెడ్డి పేర్కొన్నారు.ఇది దీర్ఘకాలిక వ్యాధికా ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందని పేర్కొన్నారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్‌లో ఆస్తమాకు అధునాతనమైన వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, పల్మనాలజీ విభాగంవైద్యులు,సిబ్బంది, పిఆర్వో చందు వర్మ పాల్గొన్నారు.

మానసిక వికలాంగుల పాఠశాలలో ఆలూరి చంద్రశేఖర్ కుమారునీ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర- కందుకూరు: నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలోనే కోవూరు రోడ్ లో ఉన్న స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాల రెండు బ్రాంచీల నందు పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్న అల్లూరి వెంకట శివ సాయి. కందుకూరు పట్టణములోని నాంచారమ్మ కాలనీలో నివాసమంటున్న అల్లూరి చంద్రశేఖర్ కనకదుర్గ కుమారుడైన వెంకట శివ సాయి తల్లి తండ్రి అయిన చంద్రశేఖర్ దంపతులు మాట్లాడుతూ తమ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా వికలాంగుల మధ్య పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఇలాంటి పుట్టినరోజులు అందరు కూడా ఇలాంటి వారి మధ్యలో జరుపుకొని వారికి ఆనందాన్ని కలుగ చేయవలసిందిగా కోరుతూ అనంతరం పాఠశాలలో నివసిస్తున్న వారందరికీ పఫ్ లు బిస్కెట్ ప్యాకెట్లు మరియు స్నాక్స్ పంచడం ఆనందనియం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి వారి కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ఆధునికరించాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : నెల్లూరు నగరంలో గ్రంథాలయాలను ఆధునీకరించాలని బహుజన ప్రజా సంఘం అధ్యక్షుడు ఇర్ల వెంకట రమణయ్య కమిషనర్ నందన్‌ను కోరారు. బుధవారం ఆయన కమిష నర్ను కలిసి వారి సమస్యలపై చర్చించారు. నగరంలోని గ్రంథాలయాలను ఆధునీకరించి పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. నగరంలో డ్రైనేజీ సమస్య కూడా ఎక్కువగా ఉందని, దోమలను నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ముత్తుకూరు రెసిడెన్షియల్ ఫస్ట్

జి. చరిష్మాను సన్మానించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి

విశాలాంధ్ర-మనుబోలు: రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలో ఇంటర్ చదువుకొని కాలేజ్ ఫస్ట్ వచ్చిన విద్యార్థినికి అవార్డుల ప్రధాన ఉత్సవం బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దోల బాలవీలాంజనేయ స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముత్తుకూరు రెసిడెన్షియల్ లో చదువుతున్న జి చరిష్మా కాలేజ్ ఫస్ట్ రావటం వలన రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా అవార్డు, మరియు ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు శశి కుమార్ చరిష్మాను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదివి కాలేజ్ ఫస్ట్ వచ్చిన విద్యార్థిని మనుబోలు మండలం చెర్లోపల్లి గ్రామం మైనందుకు చాలాగర్వ పడుతున్నామని,అదేవిధంగా విద్యార్థికి, చదువుకునేందుకు ప్రోత్సాహం కల్పించిన గురువులకు,విద్యార్థి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయి అధిరోహించాలన్నారు.

కృష్ణపట్నం పోర్టులో మాకి డ్రిల్

విశాలాంధ్ర-ముత్తుకూరు: దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అదానికృష్ణపట్నం పోర్టులో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, ఎస్సైలు శ్రీనివాసుల రెడ్డి, విశ్వనాథరెడ్డిలు బుధవారం తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ మార్క్ డ్రిల్ లో సుమారు 120 మంది సిబ్బంది పాల్గొన్నారు. కృష్ణపట్నం పోర్టు పోలీస్ సిబ్బంది పదిమంది, పోలీస్ సిబ్బంది, పోర్టు అధికారులు, పో ర్టు సిబ్బంది 40 మంది, ఆరోగ్య, పంచాయతీ రాజ్, ఫైర్ సర్వీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు. మాకి డ్రిల్ లో అత్యవసర సమయాలలో శాశ్వత నిర్మాణంలో నికి ఎలా వెళ్లాలి, కామా ప్లేస్ కన్సిల్ మెంట్ మెథడ్ ని ఉపయోగించి దాడి చేసే వారిపై ప్రతి దాడి ఎలా చేయాలి, బాధితులను వెంటనే ఎలా రక్షించాలి, వారిని స్ట్రెక్చర్ లో అంబులెన్స్ వరకు ఎలా తీసుకుని వెళ్లాలి, బాధితులకు ప్రథమ చికిత్స ఎలా అందించాలి, బాధితులకు ప్రథమ చికిత్స ఎలా అందించాలి, దాడుల సమయంలో వివిధ రకాల సైరన్ ల గురించి వివరించడం జరిగిం దన్నారు. అలాగే లాంగ్ సైరన్, షార్ట్ సైరన్ పై అవగాహన కల్పిం చారు. మాకు డ్రిల్ను డ్రోన్ కెమెరాలలో ఫోటోలు తీయడం జరిగిం దని, అలాగే వీడియోలు కూడా తీయడం జరిగిందని తెలిపారు. అలాగే డెమో కూడా ప్రశాంతంగా నిర్వహించామని తెలిపారు.

పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధిచెప్పాల్సిన సమయం ఆసన్నమైంది-మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు :ఉగ్రవాదులతో చేతులు కలిపి భారతదేశాన్ని దెబ్బతీయాలని చూస్తున్న పాకిస్తాన్ కుగట్టిగా బుద్ధిచెప్పాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం సోమశిలలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచంలో అగ్రదేశాల సరసన నిలుస్తున్న భారతదేశాన్ని దెబ్బతీయాలని పాకిస్తాన్ ఉగ్రవాదులతో చేతులు కలిపి కాశ్మీర్ లోని పహల్గంలో ఉగ్రదాడికి పాల్పడిందన్నారు. ఈ దాడిలో 28 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరంగా మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకునే సమయం ఆసన్నమైందన్నారు. భారతీయులంతా దేశ భద్రత కోసం సంఘటితం కావాలన్నారు. మంగళవారం అర్ధరాత్రి పాకిస్తాన్ భూభాగంపై ఉన్న ఉగ్రవాదులను ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం అంతమొందించడం భారతదేశాన్ని సగౌరవంగా తలెత్తుకునేలా చేసిందన్నారు. ఉగ్రవాదం అంతమయ్యేంత వరకు ఇది కొనసాగుతుంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మన దేశమని, ఆర్థికంగా అన్ని రంగాల్లో బలపడుతున్న భారత్ ను ధైర్యంగా ఎదుర్కోలేక ఉగ్ర దాడులను పాకిస్తాన్ ప్రోత్సహిస్తుందని ఆనం అన్నారు. దేశ ప్రజలందరూ దేశ రక్షణ కోసం ఏకతాటిపై నిలబడి పాకిస్తాన్ దాడులను, కుట్రను తిప్పి కొట్టేందుకు సంఘటితం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. దేశ భద్రత, రక్షణ కోసం భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రజలంతా అండగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు.